[illegible]

1390
10,120

[illegible]

ఓం

నమఋషిభ్యః



మల్లప్రభాకర గ్రంథమాల } "యోగక్షేమం వహామ్యహం" (భగవద్గీత) { తృతీయ మణి

భగవత్క్రీడ.

బ్రహ్మశ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులవారి
ఉపన్యాస సారము.

చిత్తూరుజిల్లా పొన్న గ్రామస్థుల ద్రవ్యసహాయముచే
ప్రచురింపబడినది.

హిందూమత సం॥ ౧౯౫,౫౮,౮౫,౦౨౨

195,58,85,022 సం॥

మొదటి కూర్పు.

శ్రీ రాఘవపద్మనిలయ ముద్రాక్షరశాల, తిరుపతి.

 1921. (వెల రు. 0—2—0.



యోగక్షేమంవహామ్యహం. (శ్రీకృష్ణః).

భగవత్క్రీడ.

భగవచ్చరిత్రము గమనించ దలచినపుడా పురుషు నొక జీవునిగా బోల్చుకొనరాదు. ఆతడు పరబ్రహ్మము. బ్రహ్మమునకు శరీరము లేదు. స్వరూపము లేదు గుణము లేదు పరిమితి లేదు. స్థలనిర్దేశము లేదు. అట్టిపరమాత్మ దృశ్య ప్రపంచమందంతర్యామియైయుండు. ఆతనిశక్తిచేతనే ప్రపంచము నేకరూపముల గోచరించుచున్నది ఈసమస్తరూపములతని మహిమచే నేర్పడెను. ఆతడు సమస్తవస్తుజాలమున కాధారభూతుడయ్యు నంతర్యామియయ్యు నారూపవస్తువులకు స్థితిలయములకు కారణుడయ్యు, తానుమాత్రము, మార్పునొందక చెప్పుట వలె సూక్ష్మములకెల్ల సూక్ష్మమై స్థూలములకెల్ల స్థూలమై సర్వవ్యాపియైయుండు వేదాంతవిధులందీమాటలు, చిత్రముగ పలుకబడుచుండినను, సామాన్యమానవులకు యుక్త్యనుభవవిహీనములై మనస్సునకందనివై యుండవచ్చును. ఎట్లయినను ప్రయత్నవిశేషముచే భగవత్క్రీడలందుగల తాత్పర్యము బోధపరచుకొనినచో, కొంతవరకు పరబ్రహ్మతత్త్వము విశదము కాగలదు. నిరాకారుడగు బ్రహ్మమునకు ఎనిమిదిసాధనములుండినగాని ప్రపంచమును సృజించుటకు వీలు లేదు

అవి పృథ్వి, అగ్ని, వాయువు, ఆకాశము మనస్సు బుద్ధిఅహం

కారమనెడి యెనిమిదిసాధనములు అష్టప్రకృతులనెడి నామముల చే సాధ్యమై యున్నచుండునని, బుద్ధిమంతు లూహించెదరు. నేను అనెడి యొక భావము జనించనిది ఒక్కటోక పని చేయజాలదు. అదే అహంకారమనబడును. ఆ యహంకారము చేనొకపని చేయుటకు ఆలోచనము కలుగును. అదే సంకల్పమనబడును. ఏవిధముగ జేసినచో నాపని నెరవేఱునో అట్టి విధమును నిశ్చయించినప్పుడే పని ప్రారంభమగును. అదే బుద్ధి యనబడును ఆ కార్యమునకు ఉపకరణములుగ పంచభూతములు కావలసి వచ్చును ఇవి యన్నియు కలిసి, యష్టప్రకృతులనబడును ఆ బ్రహ్మము నందు ఈ యెనిమిది ప్రకృతులు [illegible] కల్పి పడెనని సిద్ధాంత ము చేయబడెను, [illegible] ప్రకృతులందు బ్రహ్మము [illegible] శక్తి సం పూర్ణమై యుండునని [illegible] యంగీకరించవలెను ఈ ప్రకృతుల [illegible] దినట్టి కూడికలచే ననేకవిధములగు శరీ రము [illegible]. ఈ శరీరములందును బ్రహ్మము వ్యాపించి యుం డెనని యు[illegible]హించవలెను. శరీరములు పుట్టుచు, పెరుగుచు నశించుచున్నను, ఘటాకాశవలెనందు బ్రహ్మమొక్కటిగా నే యుండు ను, [illegible] బ్రహ్మమునకు శక్తి యుండ వలెననుట యు[illegible]. ప్రతిశరీరమునందు, నిండియుండిన బ్రహ్మ ము [illegible] భాగము [illegible] బడుచుండును. [illegible] భాగములు [illegible] ఆ ప్రతిభాగమునకు [illegible] రూపముగాని కలుపగాని, మహాత్మగాని, సౌందర్యము గాని శక్తి గాని [illegible], [illegible] భగవన్నామము [illegible] యుండదు గోచరింప జాలదు. [illegible] [illegible] భాగములన్నియు [illegible] బడినప్పుడు మొదటి మహిమయు, శక్తియు నున్నవనుటకు సందియ ము లేదు [illegible] కలిసియొక కార్యము [illegible]

భక్తియోగబోధనము సలిపినపుడు ఒకేపథము ద్రొక్కినపుడు అదిరా
బాటయై ఆ దేవభగవదుద్దేశమై అదే, ఫలోన్ముఖమై సంపూర్ణవిజయము
చెందుచుండును. పదుగురిలో, దేవునందు, నమస్సామెతజనించుటకు
కారణమిదియే. పదిమందికొక పనియందు ధృడముకలిగినపుడు ఆపని
భగవదుద్దేశముగా నేర్పబడినదని యెల్లచెప్పుచుంటిమో, అటులనె
యొక మొకపురుషుడు పెక్కుజీవుల నొకటిగ జేర్చి యొకపనియందు
నియమించి వారిచేనొక కార్యము చేయించినపుడు ఆపురుషుడు భగవ
త్కళావిశేషము కలిగియున్నాడని యంగీకరింపుట న్యాయమైయుండె
ను. అట్టివాడే యవతారపురుషుడనబడును అట్టిపురుషునందే భగ
వంతుడు ప్రత్యేకశక్తిచే ప్రవేశించెనని చెప్పుచుదుము. ఏమహాపురు
షుడు పశుపక్షిక్రిమికీటకములు మొదలుకొని మానవశ్రేష్ఠులగు మహా
రాజులవరకు సర్వులకు ప్రీతికరుడై శాశ్వతసుఖప్రదాతయై వన్నెకె
క్కెనో ఆతడు పరిపూర్ణ అవతారమని బుద్ధిమంతు లూహించు
చుందురు. ఆ యవతారపురుషుడు పరబ్రహ్మమునకు కేవల పూర్ణభాగ
మై యుండుగాని, కొంత విడివిడివచ్చినవాడు గానుండడు. అతడే
శ్రీకృష్ణుడు.

శ్రీకృష్ణుని బాల్యదశ బహువిచిత్రము. అధ్యాసకులకు దుర్నా
హ్యము. మనోబుద్ధులకు పోరాటమును, జ్ఞానాజ్ఞానములకు ద్వంద్వయు
ద్ధమును పాపులకు బడబాగ్నియును కలిగించును. ఇట్టి పరిణామము
పూర్తియైనగాని మనోరథములీడేరవు. మానవశ్రేష్ఠులను బాలుగను
కృష్ణచర్యలు ఆపలవలెనుండు. అభ్యాసకులకు మోక్షమార్గముల
వలెనుండు యోగ్యులకు అమృతగుళికలవలెనుండు.

శ్రీకృష్ణుని సర్వాద్భుతచేష్టలకు ప్రమాణము పదవులలోనే లేవు.
ఆయమ్మకు కాపాడెను. సర్పముతో స్నేహము నిచ్చి శ్రీకృష్ణుడు

శిరస్సులలో సంగి తనపాదములయొక్క చిహ్నమును, ఫణిఫణాగ్రముల నలంకరింపజేసి గరుడునివలన భయములేనట్లు వరమిచ్చెను. వేలకొలది గోపబాలురతో నాటలాడి యాక్రీడలను లోకమందెల్ల ప్రసిద్ధమైనవాటినిగా జేసెను. దుష్టులసంహరించి శిష్టులరక్షించెను. మహారాజులకు మంత్రివలెనుండి రాజ్యతంత్రముల నడిపించెను. సోమరితనము వహించి వేదాంతోక్తులబలుకుచు దేశదరిద్రమునకు మూలకారణములగునట్టి వారలకు కర్మమార్గముపదేశించి, రణరంగమునఁ పురికొల్పి తరణోపాయము గల్పించెను. ముచికుందాదిభక్తవరులకు ముక్తినొసంగెను. సూర్యుడొకేవిధమగు కాంతియు శక్తియు కలిగియుండియు, గాఢాంధకారబంధురమగు రాత్రియొక్క చివరభాగమందుదయించినప్పుడు బాలునివలెను, మధ్యాహ్నసమయమువచ్చుసరికి యువకునివలెను, గోచరించుచందమున, బ్రహ్మయొక్క రాత్రిగానుండియు మహామాయా మోహితుండగు జీవునకు సాక్షాత్కరించినపుడు ఆప్రథమదశయందు బాలునివలెను క్రమానుభవానంతరము ప్రచండమార్తాండువలెను గోచరించుచుండును ఆబాలబ్రహ్మముయొక్క లక్షణములే; బాలకృష్ణునియొక్క క్రీడారూపములయ్యెనని యీకథయొక్క ముఖ్యోద్దేశము. సాక్షాత్కరించిన బ్రహ్మముయొక్క ప్రథమదశయే కృష్ణునియొక్క బాలక్రీడలని బాగుగజ్ఞప్తియందుంచుకొనవలెను. మోక్షాభ్యాసియగువానికి ప్రథమసాక్షాత్కారము కలిగినప్పుడు, ఆబ్రహ్మము ఆయభ్యాసితో. నెట్లువర్తించునో అచర్యలే శ్రీకృష్ణునియొక్క బాలక్రీడలని యెరిగి గ్రహించవలెను.

శ్రీకృష్ణుడు విశేషముగ గోపికలతో నాడుకొనునట్టిస్థితియే; బాలక్రీడయని లోకమెరింగియున్నది. బ్రహ్మవిద్యాభ్యాసకులు బ్రహ్మలోకలియుటకు యత్నించుటచే పతిసమాగమముకోరిన సతులు గా

యుచుందురు. స్త్రీలు తమ యింద్రియబలమును స్వేచ్ఛగబోనీయక వెనుకకు మళ్లించి యాకీర్తినంతయు పతినిమిత్తము విని యోగించు చందమున మోక్షాభ్యాసకులగు జీవులు ఇంద్రియ వ్యాపారములను బాహ్యమున సంచరింపనీయక లోనికిద్రిప్పుచు బ్రహ్మమునందు లీనము చేయుచుందురు. ఇటుల నింద్రియములను రక్షించుకొనునట్టి స్వభావము గలవారగుటచే నట్టియర్థమును బోధించెడి నామములచే భక్తులువ్యవహరింపబడుచుందురు. గో—అనగా ఇంద్రియము ప—అనగా రక్షించుట (పా) అనెడిధాతువు వ్యాకరణ సూత్రముచే పి యనెడి రూపముగా మారును. అపుడు గోపీయని యేర్పడును. అనగా నింద్రియములను రక్షించుకొనుట యనెడి యర్థమగును. అట్టి పనిచేయుజీవునకు గోపికా యనెడి నామము బిరుదమువలెనుండును. సర్వాహంకార మమకారములు విడనాడి సమస్తప్రాణమును పతికై యర్పించెడి స్త్రీవలె, నీ యభ్యాసకుడు భగవంతునికై శరీరమర్పించుచుండె గాన నితడు పౌరుషహీనుడై స్త్రీయనబడుటకు సందియములేదు. అభ్యాసకుడగు జీవుడు గోపికయనెడి నామమునకు తగియుండుటచే, నాతడు గోపికా స్త్రీయనబడును. వేలకొలది యభ్యాసకులు బ్రహ్మముకై పరితపించుచుందురు గాన ఆబ్రహ్మము అందఱియందుకంటె నాగోపికా స్త్రీలయందే ముందుగ సాక్షాత్కరించి సంచరించుచు క్రీడించుచుండు. జీవుడొక, మతస్థుడుగా నుండినపుడే; బ్రహ్మముకలడని యెఱిగి తదభ్యాసకుడగును.

ఈ యభ్యాసకు, డేమతమునవలంబించెనో ఆమత మతనికి తల్లి యనబడు ఆ బాలింత–(మతము) తనబిడ్డలకు—(గోపికా స్త్రీలకు) మోక్షము కలుగక పోయెనేయని యనేకవిధముల పిలపించుచుండును. ఆమతముయొక్క మొఱలు, వినినబ్రహ్మము బాలింతను సమీపించి ఆయమ్మ్రుతరసము నీ యందు లేదాయని—నీబిడ్డకు నీవద్ద పాలులేవా

యని—నిన్ను నీవు మఱచుటతగునాయని, నీయొద్ద దాచియుంచబడిన పాలిండ్లలో నుండునది పాలుకాదాయని పరిహాసమొనర్చి బిడ్డకు పాలు కుడుపుడని హెచ్చరించుట విధియై యున్నది మతస్వరూపిణి యగు తల్లితనబిడ్డలకు అమృతరసమునిచ్చి పోషించునిమిత్తమా భగవంతుడామెకు రెండమృతకలశములనొసంగెను. అవియే స్త్రీయొక్క స్తనద్వయము. అవియేజీవులకు మోక్షరసము త్రాగనిచ్చెడి వేదములు.

పాలిండ్లు రెండుభాగములుగా నుండినటుల వేదములు రెండు భాగములగనుండు. కర్మకాండమనియు జ్ఞానకాండమనియు వేదము కాండద్వయాత్మకమయి విలసిల్లు. ఈకాండద్వయమే; వేదభాగమనియు ఉపనిషద్భాగ (వేదాంత)మనియుపిలువబడుచున్నది. శిశువుజనించిన వెంటనే చేయబడునట్టి జాతకర్మములో "దక్షిణగ్ స్తనం ప్రతిధాప్య" యనెడి వచనమున ముఖ్యముగ దక్షిణపార్శ్వమునందుండెడి స్తనముమాత్రము బిడ్డచేనుగ్రించబడవలెనని సూచించబడెను. ఉత్తరపార్శ్వమునందలి స్తనము పిమ్మట త్రాపబడవలసియుండునని యర్థము స్ఫురించుచున్నది వేదమందలి యుత్తర (జ్ఞాన) కాండమేయుల కర్మకాండాను భవానంతరము స్పృశింపబడవలెనని విధాయకమైయుండెనో, అటులనే స్త్రీయొక్క స్తనద్వయ మందుత్తర స్తనముపిమ్మట స్పృశింపబడవలెనని యుండుటకు కారణమైయుండె. వేదము స్తనస్వరూపమనియు వేదరసము స్తన్యరూపమనియు స్తనద్వయము కాండద్వయాత్మకమగు వేదస్వరూపమనియు, చంటిబిడ్డ మోక్షాభ్యాసియగు గోపికయనియు, స్తన్యముత్రాగుటచే కలిగిన సుఖానుభవము బ్రహ్మప్రాప్తియనియు సరిపోల్చుకొనుచుండవలెను. ఓతల్లులారా! మీబిడ్డలు దొడ్డవారలగుటకై కోరితేసి ఎక్కడనో, వెదక, మీవద్దగలపాలనే త్రాపుడని సూచించుటకై శ్రీకృష్ణరూపమున నవతరించినపరబ్రహ్మము

తేగలను ఆవులపై విడచెను ఆవులనగా=వేదములు. లేగలనగా=జీవులు, శ్రుతులగమనించి జీవులువర్తించవలెనని తాత్పర్యము పరబ్రహ్మము వేదములచేతనే తెలియబడవలెనని ప్రజలకు బోధించుటకై శ్రీకృష్ణు డీవిధమున క్రీడగావించె. బ్రహ్మము సర్వాంతర్యామి యనెడి సిద్ధాంతము ప్రజలకు ఉదాహరణరూపమున వెల్లడించుటకై క్షీరమనెడి పదార్థము గ్రహింపబడెనని యెఱుంగవలెను క్షీరముస్వరూపమందు తెల్లగను రుచియందు తియ్యగను స్పర్శమునందు ద్రవముగను గోచరించుచున్నను దానియందు తెల్లగాగాని రుచ్యముగాగాని ద్రవముగాగాని లేనట్టి ఘృతమనెడివస్తువు ఎటులవ్యాపించియుండెనో అటులబ్రహ్మము సర్వభూతాంతర్యామియై యుండెనని స్పష్టము చేయబడినది ఈక్రింద పద్యములచేపైని తాత్పర్యమంతయు విశేషముగ గ్రహించెదరుగాక!

భాగవతం దశమస్కంధం పూర్వభాగం.

బాలునికి బాలు లేవని । బాలింతలు మొరలుపెట్టపకనగి యూ। బాలుండాలము సేయుచు, నాలకు గ్రేపులను విడిచెనంభోజాక్షీ।

వ॥ మఱియు నాకుమారశేఖరుండు కపటశైశవంబున దొంగజాడల క్రీడింప గోపికలోపికలులేక యశోదకు జెప్పి యిట్లనిరి.

ఇందు శ్రీకృష్ణుడు కుమారుడైయు శైశవదశయందున్నవాడనియువర్ణింపబడినది యౌవనదశ ధరించినగాని యేపురుషుడైనను కామలోలుడై స్త్రీలను వాంఛింపజాలడు. కృష్ణుడు బాలుడగుటచే గోపికలంగూడి క్రీడించుట కేవలము లౌకికానుభవసిద్ధము ఇక వాస్తవమేమన? గోపికలు బ్రహ్మ విద్యాభ్యాసకులనియు సతులనశ్వేంద్రియవ్యాపారములను పశువులకన్వయించినటుల వానిసర్వకర్మములను బ్రహ్మార్పణముగజేయుచు గోపికలనెడి స్త్రీలుగా వ్యవహరింపబడిరనియు, బ్రహ్మమందవలసి స్త్రీగల, ముముక్షువులు పరిపూర్ణబ్రహ్మానందమును బో-

బాలక మార్గాన్వేషణము సేయుచుపరితపించుచుండ బ్రహ్మముదయాళు వైదవారల నుద్ధరించుటకు జూపునట్టిమార్గము లేకృష్ణ బాలక్రీడలనియు సిద్ధాంతమగుచున్నది. బ్రహ్మను భవానంద సంపాదనార్థము యత్నించు నట్టి ప్రారంభదశయందు బ్రహ్మస్వరూపము స్వప్నముగ క్షణకాలము గోచరించును. వెంటనే మరుగుపడును. అపుడు భక్తునియొక్క తాపమునకుపరిమితియుండదు "ఓ బ్రహ్మమా? నీ వియోగమునకు తాళజాలను నీవెచట దాగియుంటివి ఇంత దొంగతనమేల నన్ను వదలుటన్యాయమా?" యనిభక్తుడు విలపించుచుండును. అపుడపుడు కేవలమజ్ఞానివలె నటించును. ఆ బ్రహ్మముయొక్క లక్షణములుండునని గ్రహింపలేకపోవును. ఆసమయమున బ్రహ్మము వాని యజ్ఞానమును నశింపజేయసమకట్టును. ఇట్టి భక్తులనుండి బయలువెడలిన యవివేకమునంతయు బ్రహ్మమనే కపటముల ఖండించును అట్టిపనులనే శ్రీకృష్ణుడు బాలక్రీడారూపమున లోకమునకు వెదజల్లెను.

శ్లో॥ అపు జాపిరల పెరు గోడకనీసుతుసుద్రావిశౌరియించుకతా।
గోడలి మూతింజేశిపిన। గోడలు ముచ్చనుచు నత్తిగొట్టెలతాంగీ॥

భక్తుడు జగద్విషయములందు జిక్కుపడకుండ దప్పించుకొనుటకై ముఖ్యముగ యత్నించుచుండవలెనని శ్రీకృష్ణుడుపద్యముచే సూచించెను. తానుచేయుచున్నాననెడి కర్తృత్వము వహించినపుడు, ఆ వని భంగపడెనేని మనసునకు దుఃఖము వాటిల్లుచుండును. నిమిత్తమాత్రముగ తాను జేయుచున్నాననియు ఆఫలము పరులనిమిత్తమనియు భక్తులుగమనించి చేసినచో ఆకార్యముయొక్క ఫలము బుద్ధిహీనతచే పరులు చెడుగా వినియోగించినపుడు మీనిమిత్తము చేసినపనిని భంగపరచుట మీకున్యాయమా యనిభక్తుడు పరులనడుగవచ్చును. మీ ప్రారబ్ధము చెడుగానుండినప్పుడు నేనేమి చేయగలనని భక్తుడు ప్రశ

చమునుండి విడిగా నుండవచ్చును. అటులగాక తననిమిత్తమే యొక పనిని జేయుచుంటినని తలచి అది విఫలమైనప్పుడు దుఃఖపడెనేని దేవుడతనికి దూరమగుచుండును. కృష్ణుడు పెరుగునంతయు త్రాగి అందుచే కలిగెడి కష్టమునంతయు తప్పించుకొనుటకై యింటి కోడలి యొక్క మూతికి కొంత పెరుగునుపూసియిటులనే ఓభక్తుడా; నీవేపని జేసినను దాని నితరులగుండ జేసితివేని నీవు దుఃఖమునుండి తప్పించు కొనగలవని యాక్రీడను గావించెను ఓ భక్తుడా! బ్రహ్మము గోచరిం చునట్టి వాడుకాడు, గనుక పుష్పమునుగాని ఫలమునుగాని యన్న మునుగాని స్వయముగ దేవుని కర్పింపజాలవు. నన్ను ప్రధానముగ జేసికొని మానవులగుండ నన్ను సేవింపుము. ఆఫలమును నేనేపొందె దను. కొడుకులను కోడళ్లను నిమిత్తముగ జేసికొని నీవే పనిజేయుచు న్నను తత్ఫలమునంతయు నేనే యనుభవించుచున్నాను. కాని నీవు దిగులొందకుము. అనికృష్ణుడు బోధించెను.

క॥ వేలుపులకు నాకంబెను! వేలుపుమతి యెవ్వడనుచు విశ్వసనగిమా! వేలుపుగోపల్లపైనో! హేలానతి నీతనూజు డెంగిలి జేసె॥ భా. ద పూ.

సర్వవ్యాపకుడును, అనంతశక్తిస్వరూపుడును, అదృశ్యుడును నగుపరమాత్మయొక్క లక్షణమును మనస్సుచేగ్రహించుటకువీలు లేదు గనుక మనోగ్రాహ్యములగునట్టి ప్రతిమలనునిర్మించుకొని భక్తులు పూజించుచుందురు. ఒకప్పుడుభక్తుడు భక్తిపారవశ్యమునతానునివేదిం చునట్టి పదార్థము విగ్రహము స్వీకరించుచున్నదా లేదాయని సందే హించుటయు తటస్థించును తన్నివారణార్థము విగ్రహముభగవంతు డుకాదనియు, నీవిగ్రహమునందు భగవంతుడగు తనయొక్క శక్తి నిండియుండెననియు అట్టిశక్తికిగ్గిన తాను; విగ్రహమునకు నివేదించి

న పదార్థమునంతయు భక్షించగల ననియుసూచించుటకై ఆవిగ్రహా మును కృష్ణుడు ఎంగిలిజేసెను. అనగాపిగ్రహము నిమిత్తము నివేదింప బడినట్టి యన్నమునంతయు నీవిధముగ నేనే భుజించు చుందునని చూపెను.

క॥ వెన్నదినగ వొడగనినూ। పిన్నది యడ్గంబువచ్చి పిలిచెదికిదివి యర్ణా। జన్నొడిసిపట్టిచీటను। చిన్నికుమారుండె యితడుశీ లాంశుము శ్రీ॥

క్షీరమువంటి ప్రపంచమునుండి వెన్నవంటి విషయసుఖమును అనుభవించుటకై జీవుడు సిద్ధపడుచుండును. అదియే తనకుసుఖహే తువని భ్రమించుచుండును. ప్రారంభదశలో భక్తుడు సైతము జగ త్సుఖములుతనకు లోపముకాకుండునటుల గోరుచుండును. జగత్సుఖ మునిరసింపబడనిది దైవసాన్నిధ్యము లభించుట దుర్లభమని బోధింప దలచి శ్రీకృష్ణుడు పైపద్యప్రకారము క్రీడను గావించెను. అనగా సం సారరసమగు వెన్నను భుజించుటకై భక్తుడు జాగ్రతపడుచుండుటను, కృష్ణుడుగని తద్రసముభుజించుటచే భక్తుడు కామక్రోధాదులకులో నగునని యెంచి ఆసుఖమునుండి భక్తునిదూరముగ జేయనెంచి యావె న్నను కృష్ణభగవానుడుభక్షించెను. అంతభక్తుడు నిజముగ్రహింపలేక ఓదేవా భక్తుడనైననాకు నిట్టికష్టములుకలుగుచుండ నీవెక్కడనుంటివి నాగతియేమి. నేనుసంపాదించిన జగద్రసమునాచే యనుభవింపబడక మునుపేదానిని నీవుభంగముచేసినవో నేనేమిచేయగలను నీభక్తుడు కష్టమనుభవించు చుండనీవుతూష్ణీంభావము వహించుట భావ్యమా యని యజ్ఞానవశమున పిన్నవారివలె దేవునియడ్డగించును. కృష్ణుడీతని యజ్ఞానమును నశింపజేయదలచి ఓభక్తుడా! నీవుబ్రహ్మవిద్యాభ్యాసకు డవుగదా? బ్రహ్మవిద్య కర్మకాండమనియు, జ్ఞానకాండమనియు కాం డద్వయాత్మకమయిబ్రహ్మవిద్యాస్వరూపిణియగు స్త్రీ యొక్క స్తనద్వ

యమువలె భాసిల్లుచుండెనని! నీవిదివరకే యీసంగతి గ్రహించి యుండియు "నకర్మణానప్రజయా ధనేనత్యాగే నైకేఅమృతత్వ మా నశః" అనెడివచనము ననుసరించి జగత్సుఖమును విడువజాలక దానికై యడ్డపడుచున్నావేమి? ఇదినీకుతగునాయని వేదస్థానముగు స్తన ద్వయమును పట్టుకొనిపై సిద్ధాంతమును శ్రీకృష్ణుడు జ్ఞప్తిజేసెను.

క॥ చేబంతి తప్పిపడెనని। ప్రాబల్యముతోడవచ్చి భవనము వెనుకన్। మా బిడ్డజలకమాడగ। నీబిడ్డడువలువదెచ్చె నేతుకతగునే

అజ్ఞానముచేకట్టబడిన భక్తుడు బ్రహ్మవిద్యాభ్యాసకుడై బలత్కారముగ, నజ్ఞానమునుదూరముగబెట్టి యాత్మవిచారము చేయుచుండును ఆత్మారాధనము క్షణకాలమువిడిచి ప్రపంచమును జూచెనేని దూరముగనుంచబడినట్టి యజ్ఞానము వెంటనేయతని నావరించుచుండును. భక్తునిరక్షింపదలచిన శ్రీకృష్ణుడు దూరముగనుంచబడిన యజ్ఞానము తిరిగితనభక్తుని నావరించకుండుటకై దానినెత్తుకొని పోవుటకు సిద్ధముగనుండెనని సూచించు మనీక్రీడసల్పెను. దేహాభిమానము నశించనది మోక్షముచేకూడదు. దేహమందలి యభిమానముచేతనే జీవులువస్త్రములు ధరించుచుందురు. బాహ్యచిహ్నములగు వస్త్రములు విసర్జింపబడినపుడు దేహాభిమానము నశించినట్లుస్థితివచ్చెనని లోకము గ్రహించును. మనోవికారములు లేనివాడై సర్వసంకల్ప ... అహంకారమమకారశూన్యుడై యుండినగాని యట్టి యాంతరంగికవైరాగ్యము జనించినగాని బాహ్యప్రపంచమును లక్ష్యపెట్టక గోచిగుడ్డనుసయితమువిడువగల్గి యుండలేదు. ఈతని పరిపక్వస్థితి గనునించుచు నతనిధనవస్త్రాదికమును భగవంతుడపహరించుచుండెను. జీవుడుపిండాండ స్వరూపియగుటచే నతడు దేవునకు చేబంతిగ నుండెనని యెఱుంగవలెను.

ఆచేబంతియగు పరమభక్తుడు పడిపోవుచుండెననెడి సిపమున కృష్ణుడుగోపికా గృహమునబ్రవేశించెను. ఆభక్తుడుగృహముయొక్కలో పలిభాగమునస్నానము చేయుచుండెను. అనగా నితరులకు తెలియకుండ దేహాభిమానరహితుడై తత్సూచనార్థము అజ్ఞానమనెడి వస్త్రమును దూరముగనునిచి స్నానముచేయుచుండెను. స్నానమన నమృత సరోవరమున మునుగుట. అమృతముచే తడుపబడినపుడు అతనికి అమృతత్వమేగాని మృతత్వము లభింపదు. ఈవిధమున నమృత పదవి నధిష్ఠింపబోవుచుండెడి భక్తునిగని దూరమునుంచబడినట్టి అజ్ఞాన వస్త్రమును శ్రీకృష్ణుడపహరించెను. ఇది దేవుడైనవానికి విధికృత్యము.

క॥ కొడుకులు లేరని యొకసతి। కడువగ నగదన్నుమగనిగా నైకొనినన్। గొడుకులుకలిగెదరసనై। బడినాడిదివినుము శిశువుపను లేతల్లీ॥

ఒకభక్తుడు తనకుజ్ఞానోదయముకలుగలేదే యనగా తనకు జ్ఞానమనెడి పుత్రుడుజన్మింపలేదేయనిదుఃఖించుచుండెను. అపుడతనికి దారిజూపుటకై దేవుడొకగురువును బంపినీవుదేవుని భజింపుమని బోధించునట్లుల జేయును. స్త్రీయెటుల ప్రతిసంకల్పమును ప్రతికార్యమును ప్రతిఫలమును యింతయేల సర్వశరీరమును తుదకు ప్రాణమును పతిని మిత్తమర్పించుటకు సిద్ధముగ నుండునో, అటులనే భక్తుడా! నీవు భగవంతుని పతిగాకంచి సతివలెవర్తింపుము అనిగురువుచే బోధింపజేయును. ఒకపుడుదేవుడు స్వయముగ తానేభక్తుని సమీపించి లేదాస్వప్నమున నతనిజేరి అతనను మగనిగానైకొని సేవించినపుడు జ్ఞానమనెడి పుత్రుడుకలుగగలడని, యుపదేశించి వెళ్లును. ఈపద్ధతిని శ్రీకృష్ణుడొక క్రీడగాజేసెను.

క॥ మగువా నీకొ మరుదుమా। మగవారటు పోవజూచిమంతన మానకుమ। దగజేరిపొందనడిగెను। జగములమున్నిట్టిశిశువు చదువం బడెనే॥

ప్రతిజీవుడును రెండుమార్గముల నడుచుచుండును ఒకటి సన్మార్గము రెండవదిదుర్మార్గము సద్బుద్ధిచే సన్మార్గముగను దుర్బుద్ధిచే దుర్మార్గముగను ప్రవర్తించుచుండును. ఆ రెండను సద్బుద్ధి దుర్బుద్ధులు జీవుని స్త్రీగా జేసికొని ఆ రెండునాయిద్దఱు భర్తలుగా నేర్పడియుండెనని యెంచవలెను. ఏలనన నాబుద్ధులు చెప్పినటులనే జీవుడు సంచరించుచున్నాడు. సాధారణముగ దుర్బుద్ధి యనెడుపతిని జీవుడు ప్రియభర్తనుగా భావించును. యెల్లప్పుడు దుష్టభర్తనువిడనాడి యుండడు. జీవుడు దుర్బుద్ధితో సంచరించువేళల సద్బుద్ధియనెడుభర్త దూరముగనుండి సమయమునకై వేచియుండును జీవుడెపుడు దుర్బుద్ధిచే కలిగిన కష్టములచే, నష్టుడై దుష్టబుద్ధిని విడనాడుటకు సిద్ధపడి తెలివిగానక యోచించుచుండునో, అపుడు భగవంతుడు సద్బుద్ధిని ప్రేరేపించి సత్కార్యముల జేయింప మొదలిడును. ఓ జీవుడా నీదుష్టబుద్ధి నిన్ను విడిచి యెచ్చటికో పోయినదికదా! శీఘ్రముగ నావద్దకు రమ్ము. నన్ను పొందుము! సుఖింపుము! అని సదుపాయముగనుచుండుట లోకధర్మమేయగును. యిచ్చట సద్బుద్ధియొక్క స్వరూపమును శ్రీకృష్ణుడు ధరించెనని యెంచుకొనినపుడు వ్యాఖ్యానము నీతిలోకధర్మముగనుండెననుటకు సందియము లేదు.

క॥ పొలయవఁగనుకనే నిద్రింపఁగ। నెవ్వరికైన వలువనెడ్చి నేటను తెలుపఁ। గలిపించి నీకుమారుడు, వెలుపలనదిపరవనగుట। హితవుసాధ్వి॥

అప్పుడప్పుడు భక్తుడు భగవంతుని విషయమై జాగరతలేని

వాడై ప్రపంచమునందమ్మి నిదురబోవుచుండును. ప్రపంచమే తనకు సుఖకరమని తలచుట యజ్ఞానమగు. కాన నది నిద్రయని వర్ణింపబడినది. భక్తవాత్సల్యమున, నతని రక్షింపదలచి దేవుడతనిని నిద్రనుండి మేల్కొలుపుట విధియగును. అజ్ఞానమనెడివస్త్రమును దేహమునకు గట్టుకొని నిద్రించుట తగదని దానిని విప్పివేయుట దేవునకు విధికాదని వివేకులెవరును పలుకజాలరు. వస్త్రమును విప్పినపిమ్మట దేవుడీ క్రిందివిధమున భక్తున కుపదేశించుట భావ్యము ఓజీవుడా నీవు ఉత్పత్తిస్థానమగు— ప్రకృతిస్థానమగు జీవునియొక్క జన్మమునకు కారణమగు యోనిస్థానమును పూజించుచుంటివా! అది రత్నమువంటిదని కాబోలు! కప్పిపెట్టితివి? అది దేవరహస్యమనియా నీయూహ? వస్త్రముచే బిగించితివి! నిర్మలానందమును వీడి సర్వానర్థములకు మూలమగునట్టి మర్మస్థానము నకొక ప్రాముఖ్యమును నిర్మించితివా? స్వచ్ఛమగుదానిని వీడి తుచ్ఛము నాశించుట హెచ్చుతనమా? యీ యోనిస్థానమెట్టిదో మీకు తెలియునా? అది కేవలము విషస్వరూపము? అనునట్టిభావమును శ్రీకృష్ణుడు వెల్లడింపదలచి తేలుయొక్క విషము యంతయు మర్మస్థానమునందుంచి భక్తుని నిద్రనుండి మేల్కొల్పెను. అంత ప్రకృతియందలి దోషములను భక్తుడు గ్రహించి యెంతకాలము నుండియో యిటుల ప్రకృతికిం జిక్కియుంటినని విలపించుచు నేమియుందోచక నేడ్చుచు పరుగిడుచు దైవమా నీవేదిక్కని భజించుటం జూచి భగవంతుడగు శ్రీకృష్ణుడు, భక్తుడిక బాగుపడుననెడి యాశచే నవ్వుచుండెను. యిది విహితమేయగును.

యీపద్యములచే గోపికలు, మీబిడ్డ మంచివాడు కాడని, యశోదతో విన్నవించినట్టుల బాహ్యార్థమున గోచరించుచుండెను, ఏవాక్యములచే శ్రీకృష్ణుడు మంచివాడుకాడని ప్రబోధింపబడెనో, అదే

వాక్యము స్వరభేదముచే గ్రహింపగలిగినప్పుడు శ్రీకృష్ణుడు మహాత్ము డని యర్థమగుచున్నది. గోపికలు స్వరభేదముచే నంతరార్థమున శ్రీకృష్ణుని భగవంతునిగా యశోదకు తెలియజేసిరి. ప్రేమాతిశయముచే భర్తనా హేళనముచేయుట స్త్రీలకుస్వభావముగాన స్వరభేదము ననుసరించి శ్రీకృష్ణుడు మదుకువాడని యశోదకు తెలిపిరి.

పద్యము. బాహ్యార్థము. అంతరార్థము.

ప॥ చిన్నికుమారుండె యితడు శీతాంశుముఖి

బా॥ యితడుబాలుడుగనుండేనేకాని, కొంటెవాడు స్త్రీలోలుడు

అ॥ చిన్నికుమారుండె= బాలుడుగా నుండినను అల్పుడామహా త్ముడు

౨ ప॥ నీబిడ్డడువలువ దెచ్చెనెలతుకతగునే

బా॥ స్త్రీయొక్కగుడ్డ నపహరించుట నీబిడ్డకుతగునా? ముద్దరాలి కితగదు:—

అ॥ నెలతుకతగునే- నీబిడ్డకుబ్రహ్మముగనుక అజ్ఞానవస్త్రమునప హరించెను. ఓయశోదా యీమహాత్కార్యముచేయుటకు మీబిడ్డడే తగునే, యితరులకలవిగాదు.

3 ప॥ అమ్మయీముద్దుకుఱ్ఱడల్పుడె చెప్పుమా

బా॥ యితడు పసివాడాకాదు పోకిరి

అ॥ అల్పుడె చెప్పుమా=యితడుఅల్పుడుకాడు మహాత్ముడు

౪ ప॥ పైబడినాడిదిపనుము శిశువుపనులెతల్లీ

బా॥ స్త్రీలపైపడవలెననెడి తలంపు బిడ్డలకుండదు ఇతడుబిడ్డడై యనాచారములజేయునా?

అ॥ శిశువుపనులేతల్లీ=నన్నుపతిగాగైకొని ధ్యానించి సేవించినవా రికిమోక్షమగునని పైపైకిదుమికి యుపదేశించితనలో నొక్క

ముగమ్మనెను ఇవిశిశువుపనులుకావు పరమాత్మలక్షణములు

౫ ప॥ జగములమున్నిట్టిశిశువు చదువంబడెనే

భా॥ పూర్వమేనాడైనను పసిబిడ్డయిటుల జేసెనని వినియుంటి మా? ఇతడు నమ్మదగినవాడుకాడు.

అ॥ పూర్వయుగములందు భగవంతుడు శిశురూపము ధరించి వేదాంతతత్వమును యుపదేశించుసటుల మనముచదివి యుండలేదు నేడుగదా గర్భమున శిశువై జన్మించిమనల నుద్ధరించుచుండెను.

౬ ప॥ వెఱమినునదిపఱవనగుట విహితమెహాధ్వి

భా॥ కష్టపడెనని దుఃఖించు స్త్రీనిజూచి నవ్వుచుండుట నీబిడ్డకు విహితమా?

అ॥ భక్తుడిట్లాకుపడగలడని ధైర్యముకలిగిన వెంటనే యీబాలబ్రహ్మము (బాలకృష్ణుడు) సంతసించుట, ఓతల్లీ! విహితమేసుమా?

గోపికలు పతిప్రేమచే శ్రీకృష్ణునిగూర్చి యశోదతో హాళనను గమాట్లాడినపుడు, తనపుత్రుడు హాళనమునకుంవగినవాడు కాడాల డని యీకి దిశక్యముచే పవిత్రచరిత్రమును భోదించెను

౭॥ చన్నువిడచిచనడిట్టు ని॥ నెన్నడు బాలుగింజ్ఞశోకి ఐగడునే ము॥ గన్నులు దెరవనిమాయి॥ చిన్నికుమారకుని అన్యసేయం దగునే॥

గోపికలారా కృష్ణుడు వ్యభిచారికాడు, ఏలన, నాకు బాలుడు కేవలము పసివాడు నావద్ద చనుపాలుత్రాగుచుండును గృహముపడి పి మటిమొక చోటునకు వెళ్లుటకు సమర్థుడుకాడు, తన కేదియో కావలయునని యాశించి తత్రాప్తికై కన్నులసైనదెరవడు వ్యక్తచిన్నిచిష్టను దూషించుటతగునా, యని, యశోదగోపికలపై కోపించెను. గోపికలు శ్రీకృష్ణుని భగవంతునిగా దలచి తమయభిప్రాయమును పూర్వపద్యము

ప్రశ్నయశోదకు విన్నవించిరని, మనము గ్రహించితిమేని, యశోదయొక్క ప్రత్యుత్తరముగూడ, శ్రీకృష్ణుడు భగవంతుడేయని, సూచించునదిగానుండవలెను

యశోదయొక్క ప్రత్యుత్తరము.

గోపికలారా మీరుచెప్పినది వాస్తవము. మీరుపరమభక్తులగుటచే, భగవ(కృష్ణ)త్తత్వము గ్రహింపగల్గితిరి. బ్రహ్మముసర్వదా వేదములచే తెలియబడుచుండును. వేదములు లేనపుడు దేవుడు లేడనియే, లోకము గ్రహించును. దేవునియొక్క నివాసము వేదములందేయని వాదింపవచ్చును. వేదము కాండద్వయాత్మకము. ఆకాండద్వయమే, స్తనద్వయము. బ్రహ్మము వేదమునువిడిచి యుండడని, చెప్పితిమేని చన్ను విడచి చనడని యర్థమగుచున్నది కనుకనే బ్రహ్మము నావద్దపాలు త్రాగుచుండెను. "(సర్వంఖల్విదంబ్రహ్మ)" "నేహనానాస్తికించన" యనెడి ప్రమాణములచే బ్రహ్మము, తప్పలోకమునమజీయొక వస్తువులేనే లేదని, సిద్ధాంతమగుచున్నది. ఈసమస్తబ్రహ్మాండములు దేవునియొక్క గృహములే, నాయొక్క గృహముండినపుడుగదా, బ్రహ్మము పొరుగింటికి వెళ్లగలుగును. ఎప్పుడునుస్వగృహమునందే వసించుచున్నాడనుటతెథ్యము సర్వలోకములను తనగర్భమునందిమిడ్చుకొని యున్న దేవుడు, తద్దర్శనముతో జూపుకలవాడై, గర్భగోళమును కొంచెము జూచుచుండవలెనే గాని, కన్నులుదెజచి బాహ్యమందేమేమి యుండెనని చూడమొదలిడడు. దేవుడంతటికి స్వవాడయ్యు, పుత్రవాత్సల్యముచే, బిడ్డవలె వర్తించుచుండెను. అట్టిబ్రహ్మమును గుర్తించిన మీరు, ఎక్కుతెరిగినవనటని వర్ణించుట తగియేయున్నదని యశోద "అవ్వనెయుండగునే" యనెడివాక్యముచే, మీరనుడివినది తగునే అనగా లెగియుయున్నదని సమాధానపరచెను.

తే॥ అన్యమెఱుగడు తనయంతనాడుచుండు। మంచివాడీత డెగ్గులు। మానరమ్మ్యరామలార త్రిలోకాభిరామలార। తల్లులార గుణవతీమతల్లులార॥

లోకమున బ్రహ్మముకంటె నన్యపదార్థములేదు గాన, కృష్ణున కన్యచింతనములేదు. "ఆత్మకామస్యకాస్పృహా" యనెడిప్రమాణముచే నిత్యతృప్తుడగు భగవంతుడు, తృప్తినిమిత్తము మరియొకవస్తువుచే నాడుకొనుట యసంభవము. అందుచే, నీబాలుడు తనలోనే తానా డుకొనుచుండును. సమస్తజీవులు మోక్షము యత్నించుటకై తగి నంతటిశక్తి దేవుడొసంగియుండెగాన, నితడుమంచివాడు. ఆశక్తిని జీవుడు దుర్వినియోగము చేయుచుండుటచే, దేవుడు చెడ్డపనులు చేయించుటకు కారణు, డగుచున్నాడనెడి దుర్వాదములు సేయుట మాత్రము, మీరెన్నడును బూనవద్దని, యశోదబ్రహ్మలక్షణమును గోపికలకు మాటిమాటికి బోధించెను. తనబిడ్డనుగూర్చి గోపికలు చెడ్డగామాట్లాడిరనెడి యభిప్రాయమును, పైపద్యములచే యశోద గ్రహించినదైనచో, గోపికలనుగూర్చి నీతిబాహ్యముగ మాట్లాడ వలసియుండును. గోపికలు శ్రీకృష్ణుని పరబ్రహ్మముగా గ్రహించియే మాట్లాడెనని, యశోదవిశ్వసించి వారిప గుణమునకును భక్తికిని మెచ్చి, త్రిలోకాభిరామలార! తల్లులారా! గుణవతీమతల్లులారా! యనిసంబో ధించెను. తనబిడ్డను దూషించిన గోపికలను, గుణవతీమతల్లులారయని సంబోధించుట, కేవల మసమంజసమని బుద్ధిమంతులు గ్రహింప వచ్చును. యశోద గోపికలను సుగుణ మణులనుగా పిలుచుటచేతనే, శ్రీకృష్ణునిశుద్ధ చారిత్రము వెల్లడియగుచున్నది.

సత్యసేవజయము.